కృషి విజ్ఞాన కేంద్రము వారి సాంకేతిక సహకారంతో రంపచోడవరం మండలంలోని తాటివాడ గ్రామంలో యంత్రాల ద్వారా తాటి జమ్మల నుండి నార ఉత్పత్తి చేసే పరిశ్రమను పదిమంది గిరిజన మహిళలచేత **ATMA** వారి వ్యవసాయ సాంకేతిక రిఫైన్‌మెంట్ కార్యక్రమం ద్వారా ఏర్పాటు చేయడమైనది. ఈ పదిమంది మహిళలకు రెండు తాటినార యంత్రాలను, ఒక తాటి జమ్మలను మెత్త పరిచే యంత్రాన్ని 'ఆత్మ' కాకినాడవారు అందజేయడమైనది. పదిమంది మహిళలతో ఏర్పాటు చేయబడిన సాయిరామ్ మరియు శ్రీలక్ష్మి తాటినార ఉత్పత్తి చేసే గృహ పరిశ్రమను తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ శ్రీమతి నీతుకుమారి, సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీమతి నాగరాణి మరియు




**CTRI** డైరెక్టర్ డా॥ టి.జి.కె. మూర్తి సెప్టెంబర్ 19న ప్రారంభించారు. కృషి విజ్ఞాన కేంద్రము వారు 15 రోజులపాటు యంత్రాలపై తాటినార ఉత్పత్తి చేసే విధానంపై శిక్షణను ఇచ్చారు.

శిక్షణ అనంతరం ఈ మహిళలు (5 మంది) రోజుకి ఒక్క యంత్రంపై 50 నుండి 60 కేజీల నారను ఉత్పత్తి చేస్తూ, రూ. 700/- నికర లాభాన్ని ఆర్జిస్తున్నారు. వీరు ఉత్పత్తి చేసిన తాటినారను వారి ఇంటివద్దకు వచ్చి వర్తకులు కొనుగోలు చేస్తున్నారు.

ఈ తాటినార యంత్రం గిరిజన మహిళలు, యువతకు
స్వయం ఉపాధి అవకాశాన్ని కల్పించడమే కాకుండా వారి
ఆర్థిక అభివృద్ధికి ఎంతో తోడ్పడుతుందని ఆశిస్తున్నాము.

ఇతర వివరములకు
*డా॥ వి.ఎస్.జి.ఆర్. నాయుడు,* ప్రోగ్రాం కోఆర్డినేటర్,
కృషి విజ్ఞాన కేంద్రము, రాజానగరం మండలం, తూర్పు గోదావరి జిల్లా, వారిని సంప్రదించవలెను.
ఫోన్ : ***0883-2007633,*** E-Mail : kvkctri@gmail.com

మార్చి, 2014

NIG-VJA 0866 2435553

# తాటినార యంత్రము

## తాటినార తీయుటలో శారీరక శ్రమను తగ్గించే పరికరము

డా॥ వి.ఎస్.జి.ఆర్. నాయుడు
డా॥ కె. సీతారామరాజు
డా॥ టి.జి.కె. మూర్తి
ఆర్. సుధాకర్




**వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ATMA)**
**తూర్పు గోదావరి జిల్లా వారి ఆర్థిక సహకారంతో**

ATMA

**కృషి విజ్ఞాన కేంద్రము**
కేంద్ర పొగాకు పరిశోధనా సంస్థ
(భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి)
కలవచర్ల - 533 297, రాజానగరం మండలం
తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్
ICAR

# తాటినార యంత్రము

తాటిచెట్టు ఆంధ్రులపాలిట 'కల్పవృక్షం' అని పేరుగాంచింది. తాటినార యంత్రము తాటినార ఉత్పత్తిలో శారీరక శ్రమని తగ్గించే పరికరం. తాటిచెట్టు నుండి లభించే తాటి జమ్మలు లేదా మట్టల నుండి లభించే తాటినారకు విదేశాలలో ఎంతో గిరాకీ ఉంది. గత 100 సం॥ పైగా ఆంధ్రప్రదేశ్‌లోని కోస్తా జిల్లాలలో, తమిళనాడు మరియు కేరళ రాష్ట్రాలలోని ఎన్నో గ్రామాలలోని పేద, బడుగు వర్గాలకు తాటినార పరిశ్రమ జీవనోపాధి కల్పిస్తుంది. కొన్ని వేల (1000) కుటుంబాలు ఈ పరిశ్రమ మీద ఆధారపడి జీవిస్తున్నారు. మన దేశంలో ఉత్పత్తి అయ్యే తాటినార సుమారు 25 దేశాలకుపైగా ఎగుమతి చేయబడుతుంది. ఈ గ్రామీణ పరిశ్రమ ద్వారా ఏటా 100 కోట్ల రూపాయల పైబడి విదేశీ మారకద్రవ్యం మన దేశానికి లభ్యమవుతుంది. ఈ తాటినారను ఉపయోగించి విదేశాలలో వివిధ రకాల బ్రెష్‌లను, చీపుళ్ళను, వాక్యూమ్ రోడ్ క్లీనింగ్ బ్రెష్‌లను, పార్టికల్ బోర్డ్‌ల తయారీలో వినియోగిస్తున్నారు.

**సాంప్రదాయ పద్ధతులలో తాటినార ఉత్పత్తి:** సాంప్రదాయ పద్ధతిలో తాటి నారను ఉత్పత్తి చేయటం అధిక శ్రమతో కూడుకున్న పని. సాధారణంగా ప్రతిరోజు



వేకువజామున ఈ తాటి జమ్మలను పొలాల నుండి ఇళ్ళకు తెచ్చు కుంటారు. ఇలా తెచ్చుకున్న జమ్మలమీద ముందుగా బ్లేడ్ సహాయంతో అడ్డంగా మధ్యలో గీటు పెడతారు. సుమారు 1 కేజీ నుండి 1.5 కేజీల బరువు గల చెక్క దిమ్మలతో గాని ఇనుప రాడ్‌లతో ఈ జమ్మలను కొట్టి నారను ఉత్పత్తి చేస్తారు. ఒక్కొక్క జమ్మను 100 సార్లు కొడితేగాని నార లభ్యంకాదు. ఒక్కొక్క జమ్మ నుండి సుమారు 30 గ్రాముల నార లభ్యం అవుతుంది. కుటుంబంలోని 4, 5గురు వ్యక్తులు ఈ సాంప్రదాయ పద్ధతుల ద్వారా కేవలం రోజుకి 5 నుండి 6 కేజీల నారను మాత్రమే ఉత్పత్తి చేయగలరు. పొలాల నుండి సేకరించిన జమ్మలను 36 గంటలలో నార ఉత్పత్తికి వినియోగించాలి. ఈ కారణంగా కుటుంబంలోని పిల్లలు, పెద్దలు అందరు ఈ పనిలో నిమగ్నులవుతారు.

**సాంప్రదాయ పద్ధతిలో ఎదురయ్యే శారీరక సమస్యలు:** అధిక శ్రమతో కూడిన తాటినార ఉత్పత్తిలో ఈ పరిశ్రమకు మూల స్తంభాలు అయిన గిరిజనులు, బడుగువర్గాల ప్రజలు ఎక్కువ శారీరక శ్రమకు గురి అవుతున్నారు. మధ్య వయస్సు వ్యక్తులు సైతం ఛాతి నొప్పులు, కీళ్ళనొప్పులు, శ్వాసకోశ వ్యాధులతో బాధపడుతున్నారు. పిల్లలలో భుజాలు, ఛాతి ఎదుగుదల క్షీణిస్తున్నాయి. కుటుంబంలోని సభ్యులందరు కలిసి రోజుకి 8 గంటలు పనిచేసిన వీరికి వచ్చే ఆదాయం చాలా తక్కువని చెప్పవచ్చు.



**యాంత్రిక విధానం ద్వారా తాటినార ఉత్పత్తి:** తాటినార ఉత్పత్తిలో శారీరక శ్రమను, ఆరోగ్య సమస్యలను, తక్కువ ఉత్పాదనను దృష్టిలో పెట్టుకొని రాజమండ్రిలోని కేంద్ర పొగాకు పరిశోధనా సంస్థ వారి ఆధ్వర్యంలో రాజానగరం మండలంలోని కలవచర్ల గ్రామంలో పని చేయుచున్న కృషి విజ్ఞాన కేంద్రము వారు తాటి జమ్మల నుండి తాటినారను నేరుగా ఉత్పత్తి చేసే యంత్రాన్ని రూపొందించారు. ఈ యంత్రం ద్వారా క్షణాల మీద తాటి జమ్మల నుండి తాటినార ఉత్పత్తి అవుతుంది. అంతేకాక సాంప్రదాయ పద్ధతులలోని శారీరక శ్రమను పూర్తిగా తొలగించి రోజువారీ ఉత్పత్తిని పది రెట్లు అధికం చేస్తుంది.

## తాటినార యంత్రం ఉపయోగాలు

1. నార తీయడంలోని శారీరక శ్రమను పూర్తిగా తొలగిస్తుంది.
2. నార ఉత్పత్తి రోజుకి పదిరెట్లు పెరుగుదల ద్వారా కుటుంబ ఆదాయంలో గణనీయమైన మార్పు.
3. యంత్ర నిర్వహణకు అయ్యే ఖర్చు తక్కువ.
4. ప్రమాదాలకు తావులేకుండా సాంకేతిక ప్రమాణాలతో పూర్తి భద్రత.
5. నార ఉత్పత్తి చేసే ప్రక్రియ కేవలం ఒకే ఒక వ్యక్తితో.
6. మహిళలు సైతం సులభంగా పనిచేసే విధానం.